నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
01 శనివారం, జూన్ 2024 పేజీలు: 08


# కౌంటింగ్ కేంద్రంలో క్రమశిక్షణతో మెలగాలి

**కౌంటింగ్ ప్రక్రియ సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు పూర్తిగా సహకరించాలి**
**కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు పటిష్టంగా పూర్తి చేస్తున్నాం**
**జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్**



రాయచోటి, మేజర్‌న్యూస్: కౌంటింగ్ కేంద్రంలో క్రమశిక్షణతో మెలగాలి. సజావుగా ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియ జరిగి త్వరితగతిన ఫలితాలు వెల్లడి అయ్యేలా పూర్తిగా సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్ అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లకు తెలిపారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థులు మరియు ఎన్నికల ఏజెంట్లకు కౌంటింగ్ ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ నిమిత్తం చేస్తున్న ఏర్పాట్లు, కౌంటింగ్ హాల్స్ లేఅవుట్, కౌంటింగ్ ఏజెంట్ల అపాయింట్మెంట్ పద్ధతి, కౌంటింగ్ హాలులో పాటించాల్సిన నియమాలు, చెయ్యకూడని పనులు, ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్, ఈటిపిబిఎస్ ఓట్ల లెక్కింపు విధానం, కౌంటింగ్ 7లో




# పైన పటారం లోన లొటారం

**హంగులు తప్ప నాణ్యత ఎక్కడ...?**
**మార్ట్‌ల పేరుతో కాలం చెల్లిన పదార్థాల అమ్మకం**
**జాగ్రత్త వహించకపోతే అంతే సంగతులు...**
**ప్రశ్నిస్తే మార్చి ఇస్తామంటూ నిర్లక్ష్య సమాధానాలు**
**ఆఫర్లంటూ వెళితే అడ్డంగా బుక్ అయినట్లే...**




అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : ఆఫర్ ఆఫర్ ఆఫర్ అంటే జనాలు పూనకం వచ్చినట్లు ఎగబడి సూపర్ మార్కెట్లకు, రిటైల్ మార్కెట్లకు, మార్ట్‌లకు ఎగబడి పోతుంటారు. అయితే ఆ మార్ట్‌ను బయట నుంచి చూస్తే అబ్బుంపరిచేలా డిజైన్ చేసి లోపల మాత్రం అందించే సరుకులు అనుమానించేలా తయారయ్యాయి. పైన పటారం లోన లొటారం లా చాలా మాటలలో ఒకటి రెండు రోజులు గడువు ఉన్న పదార్థాలను కూడా స్టాల్లలో పెట్టి అమ్మేస్తున్నారు. అక్కడి బ్రాండ్ పై నమ్మకంతో ఎక్స్పైర్ డేట్ చూడకుండానే ప్రజలు చక చక సరుకులు గాని, తినుబండారాలు గాని వేసుకొని ఇంటికి వచ్చేస్తున్నారు. అయితే కొన్నిచోట్ల మాత్రం ఇలా తొందరపాటు చర్యల వల్ల డబ్బుతో పాటు ఆరోగ్యం కూడా కోల్పోయే అవకాశం మెండుగా కనిపిస్తుంది. అసలు అంత తక్కువ ఆఫర్లకు గాని, అంత తక్కువ రేట్లు గాని డిస్కౌంట్ల రూపంలో పదార్థాలు ఇస్తున్నారంటే మరి అందులో ఉన్న నాణ్యత గాని, ఆ పదార్థాలు ఉపయోగించే సమయము గాని ఏ మాత్రం ఉన్నాయో ఒకసారి పరిశీలిస్తే మంచిదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కొన్ని తినే పదార్థాలలో అయితే ఎక్స్పైర్ డేట్ అయిపోయి వారాలు గడుపుతున్న అలాగే స్టాల్లలో పెట్టి అమ్మేస్తున్నారు. మరి అలాంటి పదార్థాలను చిన్నారులు గాని, ముసలివారు గాని, లేక ఎవరు తిన్న ఆరోగ్యం ప్రమాదంలో పడ్డట్టే. మరి నానా హంగామాలతో ఆఫర్ల మీద ఆఫర్లు ఇస్తూ ప్రజలు ఆకర్షించేందుకు రకరకాల పేర్లతో విన్యాసాలు చేసే మాల్స్ లో ప్రజలు కూడా గుడ్డిగా వస్తువులు కొనకుండా వాటి నాణ్యత, ఎక్స్పైర్ డేటును పరిశీలించాలని పలువురు కోరుతున్నారు.

**రాజంపేట లోను ఇదే తంతు**

రాజంపేట లోని ఒక ప్రముఖ మాల్ లో చిన్నారులకు బిస్కెట్లు కొనగా అవి ఎక్స్పైర్ డేట్ అయిపోయి 15 రోజులు కావడం, ఆ బిస్కెట్లను వాళ్ళ స్టాల్ లో ఉంచి అమ్మేయడం, వినియోగదారుడు ఇంటికి తీసుకువెళ్లి తమ చిన్నారులకు తినిపించే సమయంలో ఎక్స్పైర్ డేట్ ఉంది గమనించి తిరిగి మాల్ కి తీసుకువచ్చి ప్రశ్నించగా, ఏదో పొరపాటు అయిపోయింది మార్చి 8లో

# ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గం వారీగా ఈవీఎంలను భద్రపరుస్తాం

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్**



రాయచోటి మేజర్‌న్యూస్ : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ అనంతరం నియోజకవర్గం వారీగా అసెంబ్లీ, పార్లమెంట్ ఈవీఎంలను గోదాములో భద్రపరచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. శుక్రవారం రాయచోటి మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న ఈవీఎం గోడౌన్ వేర్ హౌస్ ను మాస వారి తనిఖీలో భాగంగా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్ సందర్శించి తనిఖీ చేశారు. గోదాము లోపల నియోజకవర్గ వారీగా ఏర్పాటు చేసిన పార్టీషన్ ను, గోదాంలో ఉన్న డిఫెక్టివ్ ఈవీఎం, వివి ప్యాట్ లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ తాజాగా జారీ చేసిన మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ అనంతరం ఈవిఎంలను ఆయా నియోజకవర్గాల వారీగా విడివిడిగా గోదాంలో భద్రపరిచి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందని రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకుంటున్న చర్యలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవియం జిల్లా నోడల్ అధికారి, డ్వామా పీడీ మద్దిలేటి, ఆర్ అండ్ బి అధికారి సహదేవ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగర పాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విజిట్ లో భాగంగా నగరంలోని అన్నమయ్య సర్కిల్, కృష్ణ సర్కిల్, గోకుల్ లాడ్జి రోడ్, దేవుని కడప రోడ్డు లను ఆర్ &బీ శాఖ అధికారులు, ఇంజనీర్ విభాగ అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు ఇందులో భాగంగా అన్నమయ్య జంక్షన్ నుండి కృష్ణ సర్కిల్ వరకు నూతంగా నిర్మిస్తున్న అటువంటి డివైడర్ స్టోన్ క్లోడింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి అని ఆదేశించారు. అన్నమయ్య జంక్షన్ నుండి కృష్ణ సర్కిల్ వరకు ఏర్పాటు చేసినటువంటి డ్రైన్ పై హెూల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. డివైడర్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం కమిషనర్ స్టోన్ క్లాడింగ్ పనులను పనులను ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.డివైడర్ నందు గ్రీనరీ ఏర్పాటు చేయాలని చెప్పారు విధంగా హార్టికల్చర్ విభాగ అధికారులను ఆదేశించారు కృష్ణా జంక్షన్ కల్వర్ట్ నందు మాన్ హెూల్స్ ఏర్పాటు చేయాలనీ సూచించారు.కృష్ణ జంక్షన్ నుండి గోకుల్ జంక్షన్ వరకు డివైడర్ పై గ్రిల్స్ గ్రిల్ పెయింటింగ్ చేయించాలని సూచించారు. ఫుట్ పాత్ నందు ప్లాస్టింగ్ చేయించి పెయింటింగ్ వేయించాలని అన్నారు. డివైడర్ నందు ప్లాంటేషన్ చేయించుటకు చర్యలను చేపట్టాలని ఆర్టికల్చర్ వారికి సూచనలను ఇచ్చారు. డ్రైనేజీ నందు ఉన్నటువంటి సి &డి మెటీరియల్ రిమూవ్ చేయాలని కాంట్రాక్టర్ వారికి అధికారులకు సూచనలు 8 లో

# రాజకీయ పార్టీలు నిబంధనలు పాటించాలి



గాలివీడు(మేజర్ న్యూస్): ఓట్లు లెక్కింపు నేపథ్యంలో గెలుపు ఓటములు సహజమని, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు పాటించాలని ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎల్ ఆర్ పల్లి సర్కిల్ సిఐ జీవన్ గంగానాథ్ హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ వెంకట ప్రసాద్‌తో కలిసి వైసిపి, టిడిపి నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు ఎక్కడ విజయోత్సవ సంబరాలకు అనుమతి లేదని, బాణసంచా కాల్చడం నిషేధమని అన్నారు. పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉందని ఎవరు గుంపులు గుంపులుగా ఉండి ఎలాంటి ఘర్షణలకు గొడవలకు తావు ఇవ్వరాదన్నారు. కౌంటింగ్ సందర్భంగా గొడవలు పడితే వారిపై రౌడీషీట్ బనాయిస్తామని వారు జిల్లా బహిష్కరణకు గురవుతారని అన్నారు. కౌంటింగ్ కేంద్రాలకు కౌంటింగ్ ఏజెంట్లు తప్ప ఎవరికి అనుమతి ఉండదన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి, టిడిపి నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్



ములకలచెరువు, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ జి ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు సీఐ తమ్మిశెట్టి మధు ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీ సందర్భంగా ప్రశాంత వాతావరణానికి ప్రజలందరూ సహకరించాలని.ఎన్నికల కోడ్ సందర్భంగా పోలీస్ యాక్ట్ 30 మరియు 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎన్నికల నియమావళిని అనుసరించి తంబళ్లపల్లె నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించిన కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ అధికారులు బిఎస్ఎఫ్ కేంద్ర బలగాలతో తంబళ్ల పల్లె వీధులలో ఎస్సై శివకుమార్ సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

## అంధుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కడప మేజర్ న్యూస్ : కడప శంకరాపురంలోని ప్రభుత్వ అంధుల ఉన్నత పాఠశాలలో 2024 - 25 విద్యా సంవత్సరానికి 1 నుండి 10వ తరగతి వరకు ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల హెడ్మాస్టర్ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణలోని ఏ ప్రాంతం నుంచి అయినా ఈ ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులు చేరవచ్చని తెలిపారు. జూన్ 1 నుండి జూలై 31వ తేదీవరకు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు.

## వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల నందు దరఖాస్తుల ఆహ్వానం

కలికిరి ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు 2024-25 విద్యా సంవత్సరానికిగాను పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు 2 లేదా 3 సం. ల డిప్లొమా కోర్సులలో ప్రవేశం కోరుకునే అభ్యర్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. అర్హత కలిగిన విద్యార్థులు జూన్ 1 నుండి 20 తారీకు లోపు www. angrau. ac. in వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని కలికిరి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. రాజేష్ తెలియజేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు

### అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రి నందు 17 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహిం చడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి పేర్కొన్నారు. శుక్రవారం కంటి శస్త్రచికిత్సలు పూర్తి చేసుకొన్న వారికి కంటి చూపు పరీక్షలు నిర్వహించడంతో వారు ఇకపై తీసుకోవలసిన జాగ్రతలు తెలిపి సలహాలు,సూచనలు అందించారు. మందులను అందజేసిన అనంతరం వారిని ఇండ్లకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా లయన్ భాస్కరాచారి మాట్లాడుతూ మదనపల్లి లయన్స్ క్లబ్ లక్ష్యం అంధత్వ నివారణ అన్నారు. ఇందులో భాగంగా విరివిగా క్యాంపులు ఏర్పాటు చేసి,కంటిలో శుక్లం వున్న వారిని గుర్తించి వారికి అవసరమైన శస్త్రచికిత్సలు ఉచితంగా చేసి కంటి వెలుగులు అందించడమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్య క్రమంలో ఎంజేఏఫ్ అధ్యక్షుడు లయన్ గౌతమ్ రెడ్డి, లయన్ డాక్టర్ నివేదిత ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతికి ముస్తాబైన ఆలయాలు




పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయాలు నేడు జరిగే అంజనీ సుతుడు, వాయునందనుడు అయిన శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలకు ముస్తాబు అయ్యాయి. శనివారం తెల్లవారు జాము నుంచి శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక, అభిషేక, అర్చన, పూజ అలంకరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పులివెందుల పట్టణం లోని పడమటి ఆంజనేయస్వామి ఆలయం, తూర్పు ఆంజనేయ స్వామి ఆలయం, కొత్త బస్టాండ్ వద్ద ఉన్న ఆంజనేయ స్వామి ఆలయాలలో ఆంజ నేయ స్వామి జయంతి ఉత్సవాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించ నున్నారు. ఈ ఆలయాలలో పూజా కార్యక్రమాలతో పాటు మధ్యాహ్న సమ యం లో అన్నదాన కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. పూజ కార్యక్రమాలు అనంతరం సాయంత్ర సమయంలో స్వామి వారి గ్రామోత్సవ కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలలో స్వామివారి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని అన్న ప్రసాద కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## “పురుషుల కేంద్రకారాగారము కడప మహిళ కేంద్ర కారాగారము, కడప రాయచోటి సబ్ జైలు విజిట్

కడప మేజర్ న్యూస్ : జాతీయ న్యాయసవాధికార సంస్థ న్యూఢిల్లీ గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు “పురుషుల కేంద్రకారాగారము కడప, మహిళ కేంద్ర కారాగారము కడప రాయచోటి సబ్ జైలును విజిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జైలు పరిసరాలను, వసతి గదులను, వంటగదిని, టాయిలెట్స్ లను, రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఖైదీలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో “పురుషుల కేంద్ర కారాగారము, మహిళ కేంద్ర కారాగారము రాయచోటి సబ్ జైలు సూపర్ సూపరింటెండెంట్ ఖైదీలు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ విజయయాత్రను జయప్రదం చేయండి

### ఆలయ కమిటీ సభ్యులు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని పాత సంత మార్కెట్ లోని ఆవరణలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో నేడు జరగబోయే హనుమాన్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. అంజనీ సుతుడు వాయు నందనుడు అయిన శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం వేకువ జామున స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం భక్తాధులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సాయంత్రం 5.30 నిమిషాలకు శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద నుండి అంగరంగ వైభవంగా వీర హనుమాన్ విజయాత్ర నిర్వహించడం జరుగుతుందని కావున పులివెందుల పట్టణ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున వీర హనుమాన్ విజయయాత్రలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు.

## ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు సహకరించండి

### - ఎమ్మెల్యే అభ్యర్థులకు ఆర్.ఓ.హరిప్రసాద్ సూచన




మదనపల్లె : జూన్ 4వ తేదీ అనగా (మంగళవారం) జరుగునున్న శాసనసభ,పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు అన్ని పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు సహకరించాలని మదనపల్లి ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ హరిప్రసాద్ సూచించారు.శుక్రవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓట్ల లెక్కింపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందన్నారు. అనుమతులు ఉన్నవారు తప్ప ఇతరులు కౌంటింగ్ కేంద్రంలోనికి ప్రవేశించరాదన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈసీ ఆదేశించిన సమయానికి కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రం వద్దకు చేరుకోవాలని తెలిపారు.కౌంటింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే అభ్యర్థులు వారి అనుచరగనం ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా,వైఎస్ఆర్సిపి అభ్యర్థి నిస్సార్ అహ్మద్ స్వతంత్ర అభ్యర్థులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనాలను రైతులు వినియోగించుకోవాలి



రామాపురం మెజర్ న్యూస్ ప్రభుత్వం సబ్సిడీతో ఇస్తున్న వేరుసెనగ విత్తన కాయలను సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి చంద్రనాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని నల్లగుట్టపల్లి, చిట్లూరు రైతు భరోసా కేంద్రాల్లో జరుగుతున్న వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ విత్తన కాయలను తీసుకున్న రైతు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని లేనియెడల విత్తనకాయల సొమ్మును తిరిగి చెల్లించాల్సి వస్తుంది అన్నారు. రైతు భరోసా కేంద్ర సిబ్బంది ప్రతి విత్తన కాయల నాణ్యత ను పరిశీలించి బాగా లేకపోతే వెనక్కి పంపాలని అధికారులపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి, సింగల్ విండో అధ్యక్షుడు పెద్ద రెడ్డి మండల పరిషత్ ఉపాధ్యక్షులు రవికుమార్ రెడ్డి రైతు భరోసా సిబ్బంది చంద్రకళ, లక్ష్మి రైతులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీ విజేతగా ఆవిర్భవించిన బోయపల్లి టైగర్స్



కురబలకోట,మేజర్ న్యూస్ : కురబలకోట మండలం,కనసానివారిపల్లి గ్రామపంచాయతీ,దిగువ బోయపల్లి గ్రామానికి చెందిన ఉలికి రెడ్డప్ప కుమారుడు ఉలికి నరసింహులు మూడేళ్ల క్రితం విద్యుత్ ప్రమాదానికి గురై మరణించాడు. నరసింహులు జ్ఞాపకార్థకంగా ఆయన సోదరులు ఉలికి మల్లికార్జున,ఉలికి నాగరాజు,నరసింహులు కుమారులు జస్వంత్,లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో కురబలకోట జడ్పీ హైస్కూల్ నందు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఉలికి మల్లికార్జున చేతుల మీదుగా టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు.మొదటగా బి జట్టు సభ్యులతో సి జట్టు తలపడగా బి జట్టు గెలుపొందింది.తరవాత సి జట్టుతో ఏ జట్టు తలపడగా ఏ జట్టు గెలిచింది. అనంతరం ఏ,బి జట్లు తలపడగా ఏ జట్టు విజేతగా నిలిచింది.బి జట్టు చిత్తుగా ఓడిపోయింది.గెలుపొందిన జట్టుకు మల్లికార్జున 5 వేల రూపాయల ఆర్థిక బహుమతిని అందజేశారు.రన్నర్స్ జట్టుకు 1500 రూపాయలు అందజేశారు.విజేతగా నిలిచిన సభ్యులైన గోపి, మణికంఠ, నాగరాజు, నరసింహులు, బి.రమణ, నాగచైతన్య, బి.నరేష్, బి.లక్ష్మణ్, సి.శివ, పి.రామాంజులు, బి.లోకేష్ మల్లికార్జున అభినందించారు. క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు.ఓడిన తర్వాత గెలవాలని పట్టుదలతో ఆడితే విజయం సొంతమవుతుందని తెలిపారు.మా అన్న మానుండి భౌతికంగా దూరమైన ఆయన జ్ఞాపకాలు మామదిలో పదిలంగా ఉన్నాయన్నారు.ఆయనకు క్రికెట్ అంటే చాలా ఇష్టమని ఆయన జ్ఞాపకార్థకంగా టోర్నమెంటును నిర్వహించినట్లు ఆయన తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# ఘనంగా గంగమ్మ జాతర

## హాజరైన పలువురు ప్రముఖ నాయకులు



పుల్లంపేట, మేజర్ న్యూస్‌బీ పుల్లంపేట మండలం బావికాడపల్లిలో అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర నిర్వహించారు. గ్రామస్తులంతా పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిలోనూ ఎందులోనూ ఏర్పాటు చేసి, బంధువులను, ఆత్మీయులను స్నేహితులను ఆహ్వానించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, మాజీ ఇంచార్జ్ కస్తూరి విశ్వనాథ్ నయుడు , పార్లమెంట్ అధ్యక్షులు చెమ్మర్తి జగన్ మోహన్ రాజు, మరియు బిజెపి నాయకులు ఇతర పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ తల్లి చలవతో అందరికీ మంచి జరగాలని, రానున్న రోజుల్లో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చి అభివృద్ధి దిశగా నడిచే ప్రభుత్వం ఏర్పడాలని, ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలంటే గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, ముక్కా విశాల్ రెడ్డి, రాజారెడ్డి, రామోజీరావు, డాక్టర్ నాగేశ్వరరావు, అజయ బాబు, వెంకటసుబ్బయ్య యాదవ్, గంగిరెడ్డి,రజనీకాంత్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంపై అవగాహనా కార్యక్రమం



పెద్దమండ్యం, మేజర్ న్యూస్ : పెద్దమండ్యం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని మండల రెండవ విద్యాశాఖ అధికారి జి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల మధ్యాహ్నభోజన నిర్వాహకులు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యంతో సమన్వయంతో ఉండాలని, మధ్యాహ్న భోజన మెనూ తప్పక అమలు పరచాలన్నారు. వంటచేయు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రతినెలా నిధులు మంజూరు చేస్తుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం వంట పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతిగా అంగజాలవారిపల్లి ఎస్ రెడ్డమ్మ రెండవ బహుమతి ఎస్ రేష్మ మూడవ బహుమతి కే సరస్వతమ్మ లకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో వంట ఏజెన్సీ నిర్వాహకులు ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గాయపడిన బాలికకు ఆర్థిక సాయం



కడప సిటీ మేజర్ న్యూస్: ప్రమాదానికి గురై చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాలికకు లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య సభ్యులు ఆర్థికసా యం అందజేశారు. గంగిరెడ్డిపల్లెకు చెందిన బాలిక వెన్నెల తీవ్రంగా గాయపడి చికిత్స పొందేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయాన్ని స్థానికులు లయన్స్ క్లబ్ ప్రతినిధులకు చేరవేశారు. స్పందిం చిన లయన్ ఎ.వెంకట సుబ్బయ్య, కె.సంజీవరెడ్డిలు రూ.22 వేలమొత్తాన్ని బాధితురాలికి అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి కొండూ రు జనార్దనరాజు, గొబ్బూరి కోటేశ్వరరావు, రఘు పాల్గొన్నారు.

# ప్రజలు, కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించండి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంలో కార్యకర్తలు సయమనంతో వ్యవహరించాలని, పోలీస్ వారికి సహకరించాలని తెలుగు దేశం పార్టీ కోడూరు ఇంచార్జ్ రూపానంద రెడ్డి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ప్రశాంతతను కాపాడటం మన విద్యుక్త ధర్మమని, ఎవరైనా రెచ్చగొట్టినా సంయమనం పాటించాలని... జనసేన, తెల్లుగు దేశం, బిజేపి కార్యకర్తలను కోరారు. కక్షలు, కార్పణ్యాలకు అతీతంగా, శాంతి, సామరస్యాలతో ప్రజలంతా కలసిమెలసి జీవించేలా చేయడమే మన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# దివ్యాంగుల గుర్తింపుకై ఇంటింటా సర్వే



నందలూరు మేజర్ న్యూస్ ప్రతి దివ్యాంగ పిల్లవాడిని ఇంటికి పరిమితం కాకుండా వారిలో మానసిక ,శారీరకంగా అభివృద్ధి చెందాలన్నా ఉద్దేశంతో పాఠశాలల్లో చేర్పించేందుకు ఇంటింటా సర్వే నిర్వహించడం జరుగుతుందని మండల సమ్మిళిత ఉపాధ్యాయులు రంగస్వామి తెలిపారు. శుక్రవారం దివ్యాంగ పిల్లల గుర్తింపు కోసం ఆడపూర్‌లో ఇంటింటా సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, సమ్మిళిత విద్య సమన్వయకర్త జనార్ధన్ ఆదేశాల మేరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 15 మంది బడిలో లేని దివ్యాంగ పిల్లలను గుర్తించడం జరిగిందని వీరిని పాఠశాలలో చేర్పించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే జూన్ 9వ తేదీ వరకు కొనసాగుతుందని తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను పాఠశాలలో చేర్పించి విద్యను అభ్యసించేలా సహకరించాలని కోరారు. భవిత కేంద్రాల వల్ల దివ్యాంగ పిల్లలకు ఉపకరణాలు, ఉపకార వేతనాలు, చిన్నపాటి శస్త్ర చికిత్సలు, రవాణా బత్యం, ఎస్కార్ట్ అలవెన్స్ కింద 300 రూపాయలు, బాలికలకు ప్రత్యేకంగా 200 రూపా యలు, వినికిడి, దృష్టిలోపం ఉన్న పిల్లలకు ట్యాబులు, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ శిక్షణ ఇలాంటి సదుపాయాలన్నీ భవిత కేంద్రాల్లో లభ్యమవుతాయని తల్లిదండ్రులకు వివరించి పాఠశాలలో చేర్పించడం జరుగుతుందన్నారు.

# కూటమి అధికారంలోకి రావడం తథ్యం

## గంగమ్మ జాతరకి హాజరైన చమర్తి జగన్‌మోహన్‌రాజు



పుల్లంపేట, మేజర్ న్యూస్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు దీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రైల్వేకోడూరు నియోజక వర్గం, పుల్లంపేట మండలం,బావికాడ పల్లె గ్రామం నందు పర్యటిస్తూ సానిపాయి పుత్తూరు మురళి,ఎండూరు వేణుగోపాల్,ఎండూరి రాజేంద్ర, నాగినేని దివాకర్ ఆహ్వానం మేరకు గంగమ్మ జాతరకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,వారి ఆతిథ్యాన్ని స్వీకరించిన తరువాత బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగమ్మ ఆశీస్సులు చంద్రబాబుకు కలిగి ఉండాలని,అతి త్వరలోనే ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ, రాజంపేట, పుల్లం పేట, చిట్వేల్ మండల పార్టీ అధ్యక్షులు గన్నె సుబ్బనరసయ్య, ఆరె సుధాకర్, కస్తూరి కోటేశ్వర చౌదరి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, చౌదరి, ఓలేటి విశ్వనాథ, ఆరె జనార్దన్,నాగినేని నవీన్ ,సీనియర్ నాయకులు కోటయ్య నాయుడు,సంజీవ్ గాంధీ, ఒంటిమిట్ట శివారెడ్డి,యువ నాయకులు హరినాథ్ రెడ్డి,నందలూరు క్లస్టర్ ఇంచార్జి పసుపులేటి ప్రవీణ్,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరుశురాం నాయుడు,తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,సీనియర్ నాయకులు జీ.వి సుబ్బరాజు,శేషా రెడ్డి,హస్తి రామ్మోహన్ రాజు పాల్గొన్నారు.

# శేషాద్రి హత్య కేసులో ఏడుగురు అరెస్ట్

ప్రజా సంఘాల ముసుగులో భూదందాలు, సెటిల్మెంట్లు..
రెండు సంఘాల మధ్య వర్గపోరే హత్యకు దారితీసింది..
శేషాద్రి రౌడీ షీటర్ ఆనంద్ ను చంపుతాడన్న భయంతోనే ఆనంద్ ముందే శేషాద్రిని చంపేశాడు..
హత్యకు ఉపయోగించిన ఇన్నోవా కారు, ఆటో, మారనాయుధాలు సీజ్ చేసాం ..
జిల్లాలో సంచలనం రేకెత్తించిన శేషాద్రి హత్య కేసులో నిందితుల అరెస్టుతో వీడిన చిక్కుముడి డిఎస్పీ....



మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్: మదనపల్లెలో ప్రజా సంఘాల భూదందాలు, సెటిల్మెంట్లతో రెండు కుల సంఘాల నేతల మధ్య వర్గ విభేదాలు తలెత్తి చివరకు హత్యకు దారితీసాయి. ఈనెల 25 మదనపల్లె అనపగుట్ట శ్రీవారి నగర్ లో దారుణ హత్యకు గురైన రామారావు కాలనీకి చెందిన పుంగనూరు శేషాద్రి(32)ని హత్య చేసిన నిందితులు గొల్లపల్లెకు చెందిన ఆనంద్, రాజశేఖర్, చరణ్, చెన్నారెడ్డి, మణికంఠ, మహేశ్, నజీర్ ఖాన్ లు ఈ హత్య చేసినట్లు తెలిపారు. ఏడుగురిని శుక్రవారం ఎట్టికెలకు పోలీసులు అరెస్టు చూపారు. అరెస్టుకు సంబంధించి మదనపల్లె డిఎస్పి ప్రసాద్ రెడ్డి, సిఐలు యువరాజ్ వల్లి భాష, శేఖర్, సద్గురుడు, ఎస్ఐ వెంకట సుబ్బయ్య నిందితుల అరెస్టు వివరాలను స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో మీడియాకు హత్యకు గల కారణాలను వెల్లడించారు. కొంతమంది స్వార్థపరులు కొత్త ప్రజా సం మాలు, సొంత సంఘాలను ఏర్పాటుచేసుకుని భూ వివాదాలతో సిటిర్మెంట్లు, ధనార్జనే ధ్యేయంగా, అసాంఘిక కార్యకలా పాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 25 శుక్రవారం అర్థరాత్రి మదనపల్లి శ్రీవారి నగర్ లో జరిగిన బహు జన భీమ్ సేన అధ్యక్షుడు పుంగనూరు శేషాద్రి హత్యకు భూ తగాదాల్లో సభ్యుల మితిమీరిన జోక్యం చట్టాలను ఆసరాగా చేసుకుని అమాయకులపై పెత్తనం, పలుకుబడితో మాట నెగ్గించుకునే ప్రయత్నం వంటివి హత్యతో వెలుగు చూశాయని తెలిపారు. మదనపల్లెలో పలు ప్రజా సంఘాలు బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడుతూ, న్యాయం చేసేందుకు ఆందోళనలు, ఉద్యమాలు చేసి పోటాడుతూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మరి కొన్ని ప్రజా సంఘాలు.. సివిల్, రెవిన్యూ, క్రిమినల్, కుటుంబ వ్యవహారాలు, పోలీస్ స్టేషన్లలో పంచాయతీలు, వ్యవహారాలు ఆర్థికలావాదీపాలు, ఇలా అన్ని వ్యవహారాల్లో తమపైన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ అమాయకులకు అన్యాయం చేస్తున్నారు. ఈ ఆధిపత్య పోరులో ఇటీవల హత్యకు గురైన పుంగనూరు శేషాద్రి హత్యతో మదనపల్లి ఉలిక్కిపడింది. పోలీసులు సైతం ప్రజాసంఘాల నాయకులకు స్టేషన్లలో గౌరవమర్యాదలు కల్పించడంతో పాటుగా వారు మధ్యవర్తిత్వం చేసిన కేసులవైపే మొగ్గుచూపుతున్నారు. సబ్ రిజిస్ట్రార్, రెవెన్యూ, హౌసింగ్ తరితర ప్రభుత్వకార్యాలయాలను తమ చందాలకు వేదికలుగా మార్చుకున్నారు. వారి వ్యాపారం మూడుపువ్వులు, అరుకాయలుగా సాగినప్పటికి పోలీసులు వాస్తవ పరిస్థితులకు గుణంగా చర్యలు చేపట్టి ప్రజాసంఘాల గుట్టును బయటపెట్టడం విశేషం.పోలీసులు వాస్తవ పరిస్థితులకు గుణంగా చర్యలు చేపట్టి. ప్రజాసంఘాలను నియం. ఉండకపోతే రానున్న రోజుల్లో మరిన్ని సాంఘిక ఘటనలు అరిగే ప్రమాదం లేపోలేదు.

# ఓట్లు లెక్కింపులో కౌంటింగ్ సూపర్ వైజర్లు పాత్ర కీలకం

## ఓట్లు లెక్కింపు కేంద్రంలోకి సెల్ ఫోన్స్ అనుమతిలేదు
## రైల్వేకోడూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లీలారాణి






రాయచోటి, మేజర్‌న్యూస్ : ఓట్లు లెక్కింపు ప్రక్రియలో కౌంటింగ్ సూపర్ వైజర్లు పాత్ర కీలకమని రైల్వే కోడూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లీలారాణి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాలులో ఓట్ల లెక్కింపుపై రైల్వే కోడూరు, రాజంపేట నియోజకవర్గాల కౌంటింగ్ సిబ్బందికి (మాక్ కౌంటింగ్ శిక్షణ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లీలారాణి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల 2024 సంబంధించి అన్నమయ్య జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించేందుకు కౌంటింగ్ సిబ్బంది అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో ఓట్లు లెక్కింపు కేంద్రంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ నిర్వహించాల్సి ఉంటుందని ఎవరు కూడా సొంత నిర్ణయాలు తీసుకొని పనిచేయరాదన్నారు. ఓట్లు లెక్కింపులో ఏదైనా అనుమానాలు ఉంటే ఇక్కడే డౌట్లు క్లియర్ చేసుకోవాలన్నారు. కౌంటింగ్ విధులకు కేటాయించిన సిబ్బంది అందరు జూన్ 4 వ తేదీ ఉదయం 5 గంటలకు శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకోవలన్నారు. ఓట్లు లెక్కింపు ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో ఏ సమస్య వచ్చిన వెంటనే ఆర్ ఓకు తెలియజేయాలన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే వెంటనే సంబంధిత బెల్ కంపిణి ఇంజనీర్లకు తెలియజేయాలన్నారు. ఈవీఎంలకు సంబంధించిన ఇంజనీర్లు అక్కడే అందుబాటులో ఉంటారాని వెంటనే వారికి తెలియజేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఆర్ ఓ లు, ఎన్నికల పరిశీలకులు మాత్రమే సెల్ ఫోన్స్ తీసుకెళ్లవచ్చుని, మిగిలిన అధికారులు, సిబ్బంది ఎవ్వరు కూడా కౌంటింగ్ కేంద్రంలోని సెల్ ఫోన్లు తీసుకెళ్లరాదన్నారు. సెల్ ఫోన్ ల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కౌంటర్ లో సెల్ ఫోన్లు ఉంచాలన్నారు. రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కాలేజీలో జరిగే ఓట్ల లెక్కింపునకు సంబంధించి జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు మొత్తం 12 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈవియంలు, పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి, ఫారం 13 ఎ, 13 బి,13 సి, 17 సికి సంబంధించిన ఫామ్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారులు డిపిఓ ధనలక్ష్మి, వెంకటేశ్వర రెడ్డి, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3.4.5 వతేదీలలో ఎన్నికల నింబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

## డి.ఎస్.పి రామచంద్రారావు



వీరబల్లి, మేజర్‌న్యూస్ : ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో ఎన్నికల కోడ్ కొనసాగుతున్నదని అదేవిధంగా ఎన్నికల కౌంటింగ్ సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని డి.ఎస్.పి రామచంద్రారావు తెలిపారు. శుక్రవారం వీరబల్లి, సుండుపల్లి మండలాలకు సంబంధించిన పార్టీల నాయకులకు కార్యకర్తలకు సానే పాయ ఉన్నత పాఠశాల నందు సాయంకాలం సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి నుండి ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు ఎవరైనా అల్లర్లకు గాని అసాంఘిక కార్యక్రమాలకు గాని అనగా టపాసులు పేల్చడం, ర్యాలీలు చేయడం సభలు సమావేశాలు నిర్వహించడం తప్పెట్లు తాళాలతో బాణాసంచాల పేల్చడం ఇటువంటి కార్యక్రమాలు చేపట్టకుండా ఉండాలని తెలిపారు అలా చేపడితే కఠినమైన చర్యలు తీసుకోవడమే కాకుండా నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జైలుకు పంపుతామన్నారు ప్రస్తుతం 144 సెక్షన్ పోలీస్ యాక్ట్ అమలలో ఉన్నదని చెప్పారు ఎన్నికల కౌంటింగ్ అయిపోయిన తర్వాత కూడా ఆరవ తేదీ వరకు ఎటువంటి ఆడంబరాలు చేసుకోకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు విజయం సాధించిన వారు ఆడంబరాలకు పోయి బాణాసంచారాలకు పాల్పడితే వారి పైన కూడా కఠినమైన చర్యలు తప్పమన్నారు ఈనెల ఆరవ తేదీ వరకు కోడ్ కొనసాగుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో పెట్టుకొని మసులుకోవాలన్నారు అదేవిధంగా ప్రతి ఒక్కరూ పోలీసు సిబ్బందికి సహకరించాలన్నారు. అలాగే పోలీస్ 30 యాక్ట్, 144 సెక్షన్ లో గురించి వారికి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ తులసిరాం వీరబల్లె ఎస్సై చంద్రమోహన్ సుండుపల్లి ఎస్సై షేక్ హుస్సేన్ పోలీసు సిబ్బంది రెండు మండలాలకు సంబంధించిన సర్పంచులు ఎంపీటీసీలు ఇరువర్గాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో మంచి సేవలు అందించారు

## ఏఎస్ఐ సుబ్బారెడ్డిని సన్మానించిన సిబ్బంది



రాజుపాళెం,మేజర్ న్యూస్ : గత 37 ఏళ్లుగా పోలీస్ శాఖలో పనిచేస్తూ పదవి విరమణ చెందిన ఏఎస్ఐ సుబ్బారెడ్డి మంచి సేవలందించారని ప్రొద్దుటూరు రూరల్ సిఐ రమణారెడ్డి పేర్కొన్నారు శుక్రవారం సాయంత్రం రాజుపాళెంపోలీస్ స్టేషన్ ఆవరణలోఏ ఎస్ఐ సుబ్బారెడ్డికి ఘన సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ పోలీస్ శాఖలో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు ట్రాఫిక్ సిఐ యుగంధర్ ముదిగుబ్బ సిఐ కృష్ణంరాజు నాయక్ వన్ టౌన్ సి ఐ శ్రీకాంత్ ప్రసంగించారు పదవి విరమణ చెందిన ఏ ఎస్ ఐ సుబ్బారెడ్డి తమకెంతో ఆత్మీయుడు అన్నారు సుబ్బారెడ్డి ఎక్కడ పని చేసినా బాధ్యతగా విధులు నిర్వర్తించారన్నారు రాజుపాళెం ఎస్ ఐ తులసి నాగప్రసాద్ మాట్లాడుతూ సుబ్బారెడ్డి పనితీరు బాగుందన్నారు అందరిని కలుపుకుపోతూ విధులు సమర్థవంతంగా నిర్వహించారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పోలీస్ స్టేషన్ ఎస్సైలు సిబ్బంది పాల్గొని సుబ్బారెడ్డి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి : ఎంఈఓ



ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు మండలం గూడుపల్లి పంచాయతీ తనకంటివారిపల్లికి చెందిన పి. నాగరాజు 1984 సంవత్సరంలో ఉపాధ్యాయ ఉద్యోగంలో చేరి మండలంలోని తనకంటివారిపల్లిలో మొదట ఉపాధ్యాయునిగా ప్రయాణం ప్రారంభించి 41 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులకు విద్యాభ్యాసం చేయించి మండలంలోని పలు పాఠశాలలో విద్యను బోధిస్తూ నేటి వరకు ములకలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆయన పదవీ విరమణ చేశారు. అనంతరం ఇదే మండలంలో ఉపాధ్యాయునిగా పూల సుధాకర్ విధులు నిర్వహిస్తూ నేడు పదవీ విరమణ పొందాడు. ఈ సందర్భంగా ఆయనను మండల విద్యాశాఖ అధికారులు వెంకటరమణ, శంకరయ్య ప్రధానోపాధ్యాయులు పి కృష్ణారెడ్డి పాఠశాల్లో తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమం ములకలచెరువు ఎస్టియు మండలశాఖ నాయకులు అమరనాథరెడ్డి, రాజారెడ్డి, రామకృష్ణ, శ్రీరాములు, నౌషాద్, వెంకటరమణ, సుబ్బరాయప్ప, షాబాబ్, ఉమశంకరరెడ్డి, రెడ్డిబాషా, మల్లికార్జున, రెడ్డప్ప, రమణప్ప, భాస్కరరెడ్డి, జయరాంరెడ్డి, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫలితాలకై ఉత్కంఠతో ఎదురుచూపులు



కలసపాడు మేజర్ న్యూస్: ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల ఫలితాల కోసం రాజకీయ నాయకులు, వర్షం కోసం రైతులు ఎదురు చూస్తుంటారు, నూతనంగా నిర్మించిన ఉత్తమ సినిమాల కోసం, సినిమా ఫ్యాన్స్ యువత ఎదురు చూస్తున్న సంగతి అందరికి తెలిసిందే.కానీ ప్రస్తుతం జరిగిన ఎన్నికల హడావిడిలో ఎన్నికల నామినేషన్ నుండి పోలింగ్ ఓటింగ్ ముగిసే వరకు. ఓ రకంగా ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభం 4 వ తేదిన కౌంటింగ్ పక్రియ ప్రారంభించనున్న నేపథ్యంలో నియోజకవర్గంలో రాజకీయ నాయ కుల్లో పెరిగిన రాజకీయ రణం ఉత్కంఠ భరితంగా ఎవరు విజేత అనే విష యంపై ప్రజలు చర్చించుకొంటూ బెట్టింగుల పోరు నడుస్తున్న క్రమంలో ఉమ్మడి కడప జిల్లాలో అధికార వైసిపి పార్టీ పదికి పది స్థానాలను చేజిక్కించు కుంటామని జగన్‌మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో మళ్ళీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని వైసిపి నేతలు ఘంటా పదంగా పేర్కొంటున్నరు., మరో కోణంలో ప్రతిపక్ష టీడీపి బీజేపీ జన సేన పార్టీ ల కూటమి ఆధ్వర్యంలో కడప జిల్లాలో అధిక స్థానాలు గెలుచుకుని అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుం దని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా రాష్ట్రం అభివృద్ధి చెందా లంటే కూటమి అధికారం చేపట్టడం తథ్యమని ఆశా భావం వ్యక్తం చేస్తు న్నారు. ఏది ఏమైనా ఈనెల 4 వతేదిన కౌంటింగ్ ముగిసే వరకు ఏమి చేయ లేమని రాజకీయ విశ్లషకులు పేర్కొంటున్నారు.

## 26, 27, 28ల జి.ఓలను రద్దు చేయాలి

### బిజెపి అసెంబ్లీ కో -కన్వీనర్




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ గత 20 సంవత్సరాలుగా గ్రూప్ 3 గ్రూప్ 4 ఉద్యోగాల భర్తీ చేయకుండా, కాంట్రాక్ట్ లేదా కారుణ్య నియామకాలు చేపట్టి, యువతను ప్రభుత్వం సర్వీస్‌లో నియమించక పోవడం చాలా దారుణమని బిజెపి ప్రొద్దు టూరు అసెంబ్లీ కో-కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్ ప్రొద్దు టూరు ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. మర్చి 12 20245 26, 27, 28 జీవోలను ఏకపక్షంగా విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు గ్రూప్ 2 గ్రూప్ 3 గ్రూప్ 4 ఉద్యోగాలకు టైప్ రైటింగ్ అర్హతను తగ్గించి సీపీటీ కోర్స్ నిబంధన విధించటం దారుణమని, ఇప్పటికే టైప్ రైటింగ్ పాసైన లక్షలాది మంది నిరుద్యోగులకు మొండి చేయి మిగులుతుందని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా విడుదల చేసిన పైజీవోలను రద్దుచేసి గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 నియామకాలను పాత నిబంధనలు ప్రకారం చేపట్టాలని, లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో ప్రేమ్ స్వరూప్, భరత్, రాయల్ పాల్గొన్నారు.

## యర్రబల్లి సుగాలి తాండా వారి ఆహ్వానం




పులివెందుల మండలం యర్రబల్లి సుగాలి తాండాలో వెలిసిన శ్రీశ్రీ కట్టమీద అభయ ఆంజనేయ స్వామి వారి 18వ జయంతి ఉత్సవాలను జూన్ 01వ తేదీ శనివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 10 గంటల నుంచి అన్నదానం, సాయంత్రం చెక్క భజన వంటి పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కావున భక్తులందరు తప్పక విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు పొందవలసిందిగా యర్రబల్లి పంచాయతీ ప్రజలు కోరారు.

## 4వ తేదీన చిట్వేలిలో దుకాణాలు, హెూటళ్లు మూసివేత

### సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్




చిట్వేలి మేజర్ న్యూస్ఫ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జూన్ నెల 4వ తేదీన చిట్వేలిలో హెూటళ్ళు, దుకాణాలు మూసివేయాలని చిట్వేలి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపారు. శుక్రవారం ఆటోలో మైక్ ద్వారా చాటింపు వేశారు. చిట్వేలి మండల వ్యాప్తంగా 144, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున నలుగురికి మించి గుమికూడరాదని ఆయన అన్నారు. టపాసుల విక్రయం, కాల్చడం నిషేధమని ఆయన తెలిపారు.






మదనపల్లె
మేజర్ న్యూస్ :
ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా పలమనేరు నియో జక వర్గం బైరెడ్డిపల్లి మండలం దేవదొడ్డి పంచా యతీ పరిధిలో ఉన్న కైగల్ గ్రామంలో ఈ జలపాతం ఉంది. ఇది ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక – మూడు రాష్ట్రాలకు సంబం ధించి ఉంది. ఇది కౌండిన్య వన్యప్రాణుల అభయారణ్యం మధ్యలో ఉంది. దీనిచుట్టూ ఉన్న కైగల్ గ్రామం నుండి దానికి ఆ పేరు వచ్చింది. పర్యాటకులను ఆకర్షించే ఈ జల పాతం 219 జాతీయ రహదారి నుండి సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. స్థానికంగా దుముకురాళ్లు జలపాతాలు అని పిలుస్తారు. కైగల్ జలపాతాలు శాశ్వతమై నవి. జలపా తం మూడు క్యాస్కేడింగ్ ఫాల్స్‌గా విభజించబడింది. నీరు సుమారు 40 అడుగుల ఎత్తు నుండి పడుతుంది. నీరు దిగువకు చేరి, అనేక చిన్న కొలనులను ఏర్పరు స్తుంది. వేసవిలో తప్పక వెళ్లాల్సిన జలపాతాల్లో ఇదొకటి. ఎండా కాలంలో ఈ జలపాతం ఆహ్లాదాన్ని పంచుతూ సేదతీరుస్తుంది.


# విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
### జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



కడప క్రైం మేజర్‌న్యూస్: జూన్ 4 న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యం లో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఎస్.పి శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద, కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే దారుల వెంట సి.సి కెమెరాల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి వ్యక్తి కదలికలు సి.సి కెమెరాలు రికార్డు చేస్తాయన్న విషయాన్ని అందరూ గుర్తుంచు కోవాలని సూచించారు.కౌంటింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతించబడవని, అలా కాదని నిబంధనలు ఉల్లంఘించి సెల్ ఫోన్లు తీసుకువెళితే సీజ్ చేయడం జరుగుతుందని, మళ్ళీ ఇవ్వబడవని ఎస్.పి వివరించారు. జూన్ 4 నుండి కఠినమైన కర్ఫ్యూ అమలు చేయబడు తుందని, అత్యవసరమైన పరిస్థితుల్లో ఉంటే తప్ప ఎవరూ ఇళ్ల నుండి బయటకు రాకూడదని జిల్లా ఎస్.పి తెలిపారు. జూన్ నెల 6 వ తేదీ వరకూ జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమలులో ఉంటాయని జిల్లా ఎస్.పి తెలిపారు.ఎవరైనా బయటి వ్యక్తులకు, గుర్తు తెలియని వ్యక్తులకు, పాత నేరస్తులకు ఆశ్రయమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి హెచ్చరించారు.జూన్ నెల 6 వ తేదీ వరకూ నిబంధనలు అమలులో ఉంటాయని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పి సిద్దార్థ్ కౌశల్ తెలిపారు.

# శ్రీశ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవస్థానములో 11వ వార్షికోత్సవం



సిద్దవటం మేజర్ న్యూస్ :మండలంలోని కనుములోపల్లి వద్ద వెలసిన శ్రీశ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవస్థానములో 11వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 01వ తేదిన శనివారం శ్రీ ఆంజనేయస్వామి జన్మోత్సవము, వార్షికోత్సవ సందర్భంగా కనుమలోపల్లి దగ్గర శ్రీశ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవస్థానము నందు పూజా కార్యక్రమములు నిర్వహించడం జరుగు తుందన్నారు. కావున భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకుని ఆయన కృపకు పాత్రులవ్వాలని ఆయన కోరారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులకు ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముత్యాల పెంచలయ్య మాట్లాడుతూ కళాశాలలో 72 మంది నిరుద్యోగులు హాజరుకాగా అందులో 30 మంది ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో సాయి డిగ్రీ కళాశాల నందు క్యాంపస్ ద్వారా ఉద్యోగుల మేళా ద్వారా ఎంతోమంది తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటున్నారని అన్నారు. స్వశక్తితో ఉన్నత స్థాయి కి చేరుకో వచ్చుని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కెరీర్ స్కూల్, ఆశించర్ ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాసులు, కళాకాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ 81వ జయంతి వేడుకలు



పీలేరు, మేజర్‌న్యూస్: సూపర్ స్టార్ కృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పీలేరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కృష్ణ 81వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీలేరు కృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు పసుపులేటి వెంకటరమణ(బుక్ స్టాల్ రమణ) మాట్లాడుతూ సాంకేతికంగా తెలుగు సినీ చిత్ర రంగాన్ని హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్లిన ఘనత సూపర్ స్టార్ కృష్ణ దేనని అన్నారు.పద్మాలయ స్టూడియోస్ నిర్మించి మోసగాళ్ళకు మోసగాడు, పాడిపంటలు, అల్లూరి సీతారామరాజు వంటి చిత్రాలతోపాటు పలు హిందీ సినిమాలను కూడా నిర్మించారు. దర్శకుడిగా సింహాసనం, కొడుకు దిద్దిన కాపురం, నాగాస్త్రం వంటి చిత్రాలను రూపొందించారు. దాదాపు 350 చిత్రాలలో నటించారు.హాలీవుడ్ స్థాయిలో మోసగాళ్ళకు మోసగాడు చిత్రాన్ని తన సొంత బ్యానర్ లో తీశారు. ఈ సినిమా తెలుగులోనే కాదు భారతదేశంలోనే తొలి యాక్షన్ కౌబాయ్ చిత్రంగా పేరు తెచ్చుకుంది. ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, తమిళం, మలయాళం, హిందీ, బెంగాలీ వంటి భాషల్లో 1971లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల అయ్యింది. రిలీజైన ప్రతి భాషలోనూ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. సింహాసనం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మొదటిసారిగా 70ఎం.ఎం ను పరిచయం చేశారని కొనియాడారు. సంఘ ఉపాధ్యక్షులు రామ్మూర్తి, కార్యదర్శి కె.సయీద్ సాహెబ్(పూలరంగడు) మాట్లాడుతూ తెలుగులో తొలి జేమ్స్‌బాండ్ సినిమా (గూఢచారి 116), తొలి కౌబాయ్ సినిమా (మోసగాళ్ళకు మోసగాడు), తొలి పూర్తి స్కోప్ సినిమా (అల్లూరి సీతారామరాజు), తొలి 70 ఎంఎం సినిమా (సింహాసనం) వంటివి సూపర్ స్టార్ కృష్ణ సినిమాలే.. అంతేకాదు,కృష్ణ ఒకానొక సమయంలో రోజుకి మూడు షిఫ్ట్ ల చొప్పున పని చేస్తూ 1972 సంవత్సరంలో కృష్ణ ఒకే ఏడాది 18 సినిమాలను విడుదల చేసి రికార్డు సృష్టించాడన్నారు. అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ప్రోత్సలంతో కాంగ్రెస్ పార్టీలో చేరి1989 సంవత్సరంలో ఏలూరు ఎంపీగా కూడా గెలిచారని అన్నారు. కృష్ణ 2022 నవంబర్ 13వ తేదీ గుండెపోటుకు గురై 2022 నవంబర్ 15 తెల్లవారుజామున మరణించారని అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన నటించిన చిత్రాల ద్వారా మన అందరి హృదయాల్లో శాశ్వతంగా ఉన్నారని అన్నారు. అనంతరం ప్రయాణికులకు ఓఆర్ఎస్ పాకెట్లు, స్వీట్లు పంచిపెట్టారు.పై కార్యక్రమంలో ఎస్.ఎం.డి షఫీ, పూల భాస్కర, విశ్రాంత ఉపాధ్యాయులు రామ్మూర్తి, షేక్ సాదిక్ బాషా, మయూరి నాథ్ శర్మ, కృష్ణ అభిమానులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాల అనుమతులు రద్దు చేయాలి

### వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: అనంతపురం జిల్లా శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం సమీపంలో ఉన్న అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ స్కూల్ యందు అనేక అవకతవకలు జరుగుతున్నాయని వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారికి ఉన్న అనుమతులకు విరుద్ధంగా అనేక వ్యవహారాలు, వ్యాపారాలు విద్యావ్యవస్థలో చేస్తున్నారని అన్నారు. పుస్తకాలు అమ్మడం నుండి స్కూల్ ఫీజుల వరకు అనేక అక్రమాలు, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా, తమ ఇష్టారాజ్యంగా వ్యాపారమే లక్ష్యంగా చేస్తున్నారని. అలాగే విద్యార్థులకు వేసే ఇంటర్నల్ మార్కుల విషయంలో డబ్బులకు మార్కులు అమ్ము కొంటున్నారని తెలిపారు. ఉదా: 10 వ తరగతికి సంబంధించిన రోల్ నెంబర్ 2810 0898 కడప జిల్లా, లింగాల మండలం, కర్ణపాపయ్య పల్లె గ్రామానికి చెందిన కర్ణ రమేష్ రెడ్డి కుమారుడికి సెంట్రల్ ఎగ్జామ్ యందు మార్కులు ఏ1 గ్రేడ్ గా వచ్చినాయి. అదే పాఠశాలకు సంబంధించినటువంటి యావరేజ్ విద్యార్థులతో డబ్బులు తీసుకుని ఇంటర్నల్ మార్కులు ఎక్కువ వేసి బాగా చదివిన టువంటి కర్ణ జ్ఞానదీప్ రెడ్డికి మార్కులు తక్కువ వేయడం జరిగిందని అన్నారు. ఇలా అనేకంగా జరుగుతున్నాయని సదరు పాఠశాల మీద విద్యాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. అందుకొరకు ఆర్.జె.డి దృష్టికి తెస్తున్నామని అన్నారు. చదువును వ్యాపారంగా మార్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న సదరు పాఠశాల పై ఎంక్వయిరీ చేసి తగిన చర్యలు తీసుకొని, పాఠశాల అనుమతులు రద్దు చేస్తూ, ఏ విద్యార్థి నష్టపోకుండా విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని కోరుచున్నామని అన్నారు. లేనిచో వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం తరుపున ఉద్యమాలు, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# పుస్తకాలు చదివితే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు

### జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : విద్యార్థులు వేసవి సెలవులలో గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదివితే ఉత్తమ విద్యార్థులుగా రాణిస్తారని విశ్రాంత డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మార్కారెడ్డి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ అన్నారు. పోరుమామిళ్లలోని గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఆఫ్రిది ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని డాక్టర్ మార్కా రెడ్డి శుక్రవారం పరిశీలించారు. జనరల్ నాలెడ్జ్ పై ప్రశ్నలు అడిగి విద్యార్థులనుండి సమాధానాలు రాబట్టారు.విద్యార్థులచేత వారు చదివిన కథలను చెప్పించారు. వివిధ శతక పద్యాలను వారిచే చెప్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మార్కారెడ్డి,దాదా పీర్ మాట్లాడుతూ వేసవి సెలవులలో వీధులలో తిరుగుతూ సమయం వృధా చేసుకోకుండా గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకోవడం వలన విజ్ఞానవంతులు అవుతారన్నారు. శుక్రవారం గ్రంథాలయానికి సెలవు రోజైనా గ్రంథాలయాన్ని విద్యార్థుల కోసం తెరచిఉంచిన ఆఫ్రిది ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీర్ భాష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ



కె.వి పల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న వంట వారికి ఒకరోజు శిక్షణా సమావేశం స్థానిక ఆదర్శ పాఠశాల లో శుక్రవారం నిర్వహించటం జరిగింది. మండల విద్యాశాఖాధికారులు పి.రెడ్డి భాషా, డి. సుబ్రమణ్యంరెడ్డిల ఆధ్వర్యంలో జిల్లా రిసోర్స్ పర్సన్ నాగమ్మ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మెళుకువలు, శిక్షణ నివ్వడం జరిగింది.భోజనం వండే సందర్భంలో పాటించాల్సిన జాగ్రత్తలు,శుభ్రత, మెనూ ప్రకారం వండే విధానం గురించి వంట నిర్వాహకులకు తెలియజేశారు. అనంతరం రోజు వారీ మెనూ పైన వంటల పోటీలు నిర్వహించి మండల విద్యా శాఖాధికారుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడంజరిగింది. ఈ సమావేశానికి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వాహకులు, సీ.ఆర్.పిలు, మండల విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారి సేవలు మరవలేనివి



సిద్దవటం, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన సిద్దవటం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం ఎంఈఓ శంకరయ్య పదవి విరమణ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు,ప్రైవేటుస్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించి గజ మాలలు వేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారిని -2 అరుణ,అట్లూరు, బి కోడూరు మండల విద్యాశాఖ అధికారులు సునీల్ కుమార్, విలియం రాజు, భాకరాపేట జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్ లక్ష్మీ కేసమ్మ, బెటాలియన్ హెడ్మాస్టర్ జాఫర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని అరుణ మాట్లాడుతూ విద్యాశాఖ పనితీరు మెరుగుపడే విధంగా విద్యార్థుల విద్యార్థిని భవిష్యత్తుకు మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య చేసిన కృషి మరవలేని అంశం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# జాతీయ కీటక జనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

### పోరుమామిళ్ల సబ్-యూనిట్ అధికారి తక్కోలు నరసింహా రెడ్డి,



బి.కోడూరు మేజర్‌న్యూస్:శుక్రవారం బి.కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని విలేజ్ హెల్త్ క్లినిక్ మరియూ సచివాలయం తంగేడుపల్లి, గ్రామములో ఫ్రైడే డ్రై డే , కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బంది కి ఆశా కార్యకర్తలకు మరియూ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని టి.నరసింహా రెడ్డి మలేరియా సబ్ యూనిట్ అధికారి పోరుమామిళ్ల, నిర్వహించడం జరిగినది. అంటువ్యాధులు వ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత దోమలార్వా నియంత్రణ మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గున్య మెదడువాపు, పచ్చ జ్వరము మొదలగు జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ప్రజలు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమ కాటునుండి రక్షించు కోవడం కోసం దోమ తెరలు వాడాలని ఇంటి పరిసరాలు మరియూ ఇంటి బయట డ్రైనేజీ కాలువలు పరిశుభ్రముగా పెట్టుకోవాలని నీరునిల్వ లేకుండా ఎప్పటి కప్పుడు పారె విధముగా ఏర్పాటు చేసుకోవాలని చెత్త చేదారాలను డ్రైనేజి కాలువల్లో వేయరాదనీ, మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి ఆరోగ్య విద్యద్వారా ప్రజలకు తెలిపారు.వైద్య సిబ్బంది, యమ్ యల్ హెచ్ పీ లు ఆశా కార్య కర్తలు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే దోమ లార్వా సర్వే చేసి లార్వా వున్న తొట్లు స్లంపులు ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు నీటి డ్రమ్ములు బానలు కుండలు, మొదలగు అన్ని శుభ్రం చేసుకోమని ఒక గంట తర్వాత నీళ్లు పట్టుకోమని ప్రతినీటి తోట్లపై మూతలు ఉండేవిధంగా అమర్చుకోవాలని,ప్రజలకు చెప్పాలని నరసింహారెడ్డి కోరారు.డ్రైనేజ్ లలో నీరు నిల్వ లేకుండా చూడమని చెప్పాలి దోమ లార్వా నియంత్రణ కు అబేట్ ద్రావణం పిచికారీ చేయాలని సిబ్బందికి తెలిపారు పరిసరాల పరిశుభ్ర తపట్ల ప్రజలను చైతన్య వంతులను చేయాలని ఆయన అన్నారు ప్రజల భాగస్వామ్యంతోనే దోమల నియంత్రణ చేయగలమని చలి జ్వరం తల నొప్పి ఒళ్ళు నొప్పులు వున్న వారికి రక్తపు పూతలు తీసి ల్యాబ్ కు ప్రతి బుధవారం ప్రతి శనివారం పంపాలని తెలియ జేశారు.సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వర్షాలు పడే సీసన్ మొదలయింది అని ముఖ్యంగా రేపు నెల జూన్ ఒకటవ తెదీ నుంచి మలేరియా మాసోత్సవము మొదలవుతుంది అని, ట్రాన్సమిషన్ సీసన్ ముఖ్యముగా జూన్ మాసము నుంచి నవంబర్ మాసము వరకు ఉంటుంది అని, వ్యక్కువగా వర్షాలు ఈ మాసల్లోనే పడతాయని, వర్షపు నీరు ఎక్కడ పడితే అక్కడ ఎక్కువగా నిలువ ఉంటాయి కాబట్టి, దోమలు ఎక్కువగా అభిరుద్ధి అయ్యే సమయం కావున, సిబ్బంది, ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా వుండాలని,వైద్య సిబ్బందిని, యమ్‌యల్‌హెచ్‌పీలను ఆశా కార్యకర్తలను నరసింహారెడ్డి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి, రోహిణి, ఏఎన్ఎం, జి శాంతకుమారి, ఆశా కార్యకర్త సౌభాగ్యమ్మ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# దివ్యంగా పిల్లలు నమోదు కై సర్వే



చెన్నూరు, మేజర్ న్యూస్ : చెన్నూరు మండల స్థాయిలో దివ్యాంగ పిల్లలను గుర్తించి నమోదు చేసుకోవడానికి సర్వేను నిర్వహిస్తున్నట్లు భవిత కేంద్రం ఉపాధ్యాయులు టి.శ్రీదేవి,జె. కళావతిలు తెలిపారు.ఈ సర్వే కార్యక్రమం సమగ్ర శిక్ష ఎస్ పిడి ఆదేశాల మేరకు మండల విద్యాశాఖాధికారులు గంగిరెడ్డి, సునీత ఆధ్వర్యంలో నిర్వహిస్తునట్లు తెలిపారు.సర్వేలో భాగంగా 1 నుంచి 18 సం వయసు గల పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందన్నారు. అలాగే భవిత కేంద్రంలో బుద్ధి మాంద్యం,వినికిడి లోపం,ద్రుష్టి లోపం,సెరబ్రల్ పాలసీ,చలన వైఖల్యం మొదలగు 21 రకాల వైకల్యాలను గుర్తించి వారిని భవిత కేంద్రంలో చేర్పించడం జరుగుతుందన్నారు.దివ్యంగా పిల్లలకు ప్రభుత్వం తరపున, సమగ్ర శిక్ష అన్ని రకాల ఆలోవెన్స్ లు అందేలా చర్యలు చెప్పట్టడం జరుగుతుందన్నారు. అలాగే వారికీ అవసరమైన ఉపకరణాలను అందివ్వడం జరుగుతుందని. అంతేకాకుండా ప్రతి బుధవారం భవిత కేంద్రంలో ఫిజియోదేరపి చేపించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం జూన్ 9 వరకు కొనసాగుతుందని వారు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిలు పాల్గొన్నారు.

# ఉద్యోగం చేసే ప్రతి వ్యక్తికి విరమణ తప్పదు

### రీజనల్ మేనేజర్ రాము



పీలేరు మేజర్‌న్యూస్ : ఉద్యోగం చేసే ప్రతి వ్యక్తికి విరమణ తప్పదని అన్ని ఉద్యోగాల కంటే ఆర్టీసీలో ఉద్యోగం ఉత్తమమైనదని ఈ కార్పొరేషన్‌లో ప్రతి ఉద్యోగికి భద్రత సం క్షేమం ఉందని రాయచోటి రీజినల్ మేనేజర్ రాము తెలిపారు. పీలేరు డిపోకు చెందిన ఈ రామచంద్ర నాయుడు, ఎస్ మధుసూదన్, కే నాగరాజు, అనే కండక్టర్లు శుక్రవారం పదవి విరమణ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆర్ఎం రాము మాట్లా డుతూ ఆర్టీసీలో ఎనిమిది గంటలు మాత్రం డ్యూటీ చేస్తున్నారని నాలుగు రోజులు పని చేస్తే మూడు రోజులు విరామం ఉంటుందని ఆ సమయంలో అన్ని పనులతో పాటు భార్యాబిడ్డలతో హాయిగా ఉన్నారని ఈ కార్పొరేషన్‌లో యూనియన్ల గొడవ ఉన్నప్పటికిని శాఖాపరమైన కష్టం వచ్చినప్పుడు అందరూ ఏకమై ప్రతిఘటిస్తారని అందరికీ జీతభత్యాలు సకాలంలో కార్పొరేషన్ అందిస్తున్నదని ఆయన తెలిపారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ పీకే లో రాష్ట్రస్థాయిలో రాయచోటి జిల్లా 12వ స్థానంలో ఉందని జూన్ నెల లో పాత బస్సుల స్థానంలో 56 కొత్త బస్సులు 40 అద్దె బస్సులు వస్తున్నా యని ఇందులో పీలేరు 9 అద్దె బస్సులు ఇస్తున్నామని ఆదాయంలో ఈ డిపో లోని గ్రామీణ బస్సులు ఆదర్శంగా ఉన్నాయని రాము తెలిపారు ఈ సమావే శంలో డి యం బండ్ల కుమార్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

# లిహనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయండి

### హిందూ ఐక్యవేదిక



పులివెందుల టౌన్ మేజర్ న్యూస్: శ్రీరాముని దూత చిరంజీవుడు శ్రీ హనుమాన్ జన్మదినోత్సవ సందర్భంగా జూన్ 1వ తేదీన పులివెందుల పట్టణంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీహనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని హిందూ ఐక్యవేదిక సభ్యులు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ శోభాయాత్ర జూన్1వ తేదీ సాయంత్రం 4గంటలకు నూతన బస్టాండ్ ప్రక్కన గల శ్రీ ఆంజనేయ దేవస్థానం నుంచి పూలంగళ్ళ మీదుగా పాత బస్టాండ్ వరకు సాగుతుందన్నారు. ప్రజలందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా చెయ్యి చెయ్యి కలిపి ఈ కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

# కౌంటింగ్ కేంద్రంలో క్రమశిక్షణతో మెలగాలి

మొదటిపేజీ తరువాయి

ఏజెంట్లుగా ఎవరిని నియమించాలి ఎంతమందిని నియమించవచ్చు, ఫుడ్ అరేంజ్మెంట్స్, వాహనాల పార్కింగ్, కమ్యూనికేషన్ హాల్, మీడియా ఫెసిలిటేషన్ సెంటర్, త్రీ లేయర్ సెక్యూరిటీ విధానం తదితర అంశాలలో తీసుకున్న చర్యలను అభ్యర్థులు మరియు ఎన్నికల ఏజెంట్లకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభ్యర్థులు మరియు ఏజెంట్లు కౌంటింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు పూర్తిగా సహకరించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలు సూచనలను పక్కాగా పాటించడం జరుగుతుందని పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రంలో అత్యంత పటిష్టంగా మూడు లేయర్ల బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. కౌంటింగ్ హాలులో క్రమశిక్షణతో ఉండాలని... ఏవైనా సందేహాలు వస్తే వెంటనే రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. అనవసరమైన అల్లరి, సమస్యలు సృష్టిస్తే అలాంటి వారిని కౌంటింగ్ కేంద్రం నుంచి బయటికి పంపడమే కాకుండా హద్దు మీరి ప్రవర్తించిన వారిని అరెస్ట్ చేయవచ్చునని ఎన్నికల కమిషన్ స్పష్టంగా పేర్కొందని చెప్పారు. గెలుపు ఓటములు సహజం. వాటిని సమభావంతో తీసుకోవాలన్నారు. జూన్ 4న ఉదయం ఐదు గంటలకు సిబ్బంది 3వ దశ రాండమైజేషన్ చేసి కౌంటింగ్ టేబుల్స్ అలాట్ చేస్తారన్నారు. ఉదయం 6 గంటలకు స్ట్రాంగ్ రూములు తెరవడం జరుగుతుందని, ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్, 8:30 గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు మొదలు పెట్టడం జరుగుతుందన్నారు. ఆరోజు ఉదయం 7 గంటల లోపు ఏజెంట్లు అందరూ కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని ఈ విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. కౌంటింగ్ కేంద్రంలో గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, రెండో అంతస్తులో ఏ నియోజకవర్గం ఎక్కడ ఏర్పాటు చేశారు, ఏజెంట్లు ఎవరికి ఎక్కడ రిపోర్ట్ చేయాలి, ఫుడ్ కోర్టు, వాహనాల పార్కింగ్, కమ్యూనికేషన్ రూమ్, మీడియా కేంద్రం తదితరాలన్నీ తెలిపేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు సిబ్బంది కూడా సహకారం అందిస్తారన్నారు. కౌంటింగ్ హాలు లోకి ప్రవేశించేందుకు అధికారులు, సిబ్బంది, ఏజెంట్లకు విడివిడిగా బారికేడింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందరూ సహకరించి ఓట్ల లెక్కింపును విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందుగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాయచోటి ఆర్డీవో రంగస్వామి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కౌంటింగ్ ప్రక్రియ విధివిధానాలను అభ్యర్థులు మరియు ఎన్నికల ఏజెంట్లకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ రావు, కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ నరసింహారావు, పార్లమెంట్ అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి తహసీల్దార్ ప్రకాష్ బాబు



చెన్నూరు, మేజర్ న్యూస్: విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని, రెవెన్యూలో విఆర్ఓ నారాయణ చేసిన సేవలు మరువలేనివని చెన్నూరు తహసీల్దార్ ప్రకాష్‌బాబు అన్నారు. చెన్నూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నో ఏళ్లుగా విఆర్ఓగా పనిచేసి ప్రస్తుతం శివాలపల్లి విఆర్ఓగా పనిచేసి పదవి విరమణ పొందిన నారాయణ దంపతులను శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ప్రకాష్ బాబు, సిబ్బంది పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేశారని, రెవెన్యూ అధికారులు, సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించేవారని విధి నిర్వహణలో నారాయణ విఆర్ఓగా ఉత్తమ సేవలు అందించారని పేర్కొన్నారు. అనంతరం విఆర్ఓ నారాయణ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో తనకు అందించినటువంటి సహకారం మరువ లెనిదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకట రమణ, మండల సర్వేయర్ సోమశేఖర్, అర్ఐ సౌజన్య, వీఆర్వోలు సుధీర్, శ్రీనివాసులు, వెంకట సుబ్బయ్య, రసూల్, భాస్కర్ రెడ్డి, నిర్మల, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, విఆర్ఏలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# కలెక్టర్ సార్ మీరైన చొరవతీసుకోండి

# పింఛన్ రాక వృద్ధుని ఆవేదన

కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం పట్టణంలో ఎస్.ఆర్.బాబు అనే వృద్ధుడు తనకు పింఛన్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేసాడు. ఈ సందర్భంగా వృద్ధుడు మాట్లాడుతూ తనకు ప్రతినెల ఇంటి వద్దనే అందుకుంటున్న వృద్ధాప్య పింఛన్ గత రెండు నెలల నుండి బ్యాంకు ఖతాలో వేయడం వలన ఎప్పుడో చేయించుకున్న తన బ్యాంకు ఖాతా ప్రస్తుతం పనిచేయకపోవడం చేత పింఛన్ డబ్బులు అందుకోలేక పోతున్నానని, ఈ వయస్సులో పింఛన్ డబ్బులతో జీవనం సాగిస్తున్నాని అవి రాకపోవడంతో కనీసం తిండికైనా డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని కన్నీటి పర్యంతమైనాడు. తనలాగే ఇంకా చాలా మంది గత రెండు నెలలనుండి పింఛన్ డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కలెక్టర్ దొరవారైన చొరవ తీసుకొని బ్యాంకు అధికారులతో మాట్లాడి తమ రెండు నెలల పింఛన్ డబ్బులు ఇప్పించాలని కోరారు.

# రాష్ట్రం టిడిపిదే రాజంపేట టీడీపీదే

## సుగవాసి, చమర్తిని కలిసిన టిడిపి మండల నాయకులు




సిద్దవటం, మేజర్‌న్యూస్ : మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గం అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను, రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజును శుక్రవారం కలిసి మండలంలో జరిగిన ఓటింగ్ సరళి గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ రాజంపేట మనదే రాష్ట్రం మనదే అంటూ గడిచిన ఐదు సంవత్సరాలు గత ప్రభుత్వంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, ఓటు అనే ఆయుధంతో ప్రజలు గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని ,ఎన్డీఏ కూటమిలో భాగంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం గెలవడం తథ్యమని,అలాగే రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని వారన్నారు. బాలసుబ్రమణ్యం గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన తెలుగుదేశం ,జనసేన, బిజెపి నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి , మండల క్లస్టర్ ఇన్‌చార్జ్, దారపునేని దశరథ రామానాయుడు, (దశ ), సింగల్ విండో అధ్యక్షులు, జగదీష్ కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, మల్లు సంజీవరెడ్డి, మాజీ మండల ప్రెసిడెంట్, నరసింహారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహన కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ ప్రతినిధులు, తుర్రా ప్రతాప్ నాయుడు, వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగం నరసింహారెడ్డి, టక్కోలి శంకర్ రెడ్డి, డాక్టర్ వీరభద్రుడు, వెలుగుపల్లి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ సర్పంచి రమణ యాదవ్, సుబ్బయ్య యాదవ్, పాలకొండ యాదవ్, ప్రసాద్ నాయుడు, బాల్ రెడ్డి , పిచ్చి రెడ్డి,శేఖర్ రెడ్డి, మూలపల్లె మామిడి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్, సుబ్రహ్మణ్యం యాదవ్, మహేష్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వెంకటరమణ రవి శంకర్ గౌడ్ , నట శేఖర్, మల్లికార్జున్ రెడ్డి, మురళి నాయుడు, కృష్ణ యాదవ్, పాల వెంకటసుబ్బయ్య యాదవ్, భాకరాపేట యూత్ , ఎర్ర నాగు శ్రీనివాసులు నాయుడు, కాడే రెడ్డయ్య నాయుడు, నరేంద్ర భూపతి నాయుడు, నరేష్ నాయుడు, వంకర సుబ్బయ్య నాయుడు, వెంకటేష్ నాయుడు, సుబ్బయ్య నాయుడు, నల్లగొండ వెంకటరామయ్య నాయుడు , గిరియం నర్సింహులు నాయుడు , పుత్త విజయ్, మాధవరం హరి తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మూడవ రోజు ఘనంగా

## త్రికాల ఆరాధన,చతుస్థానార్చన



చక్రాయపేట మేజర్ న్యూస్: గండి క్షేత్రంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, శ్రీశ్రీశ్రీ హనుమజ్జయంతి మహోత్స వాల సందర్భంగా మూడవ రోజు త్రికాల ఆరాధన, చతుస్థానార్చన ఘనంగా నిర్వహించారు. మన్యుసూక్త హోమం, మూలమంత్ర హోమం, స్నపన తిరుమంజనం, లఘు పూర్ణాహుతి, గోష్ఠి, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగాయి. ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి దంపతులు హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కావలి క్రిష్ణ తేజ, వేద పారాయణ దార్ రామమోహన్ శర్మ, ముఖ్య అర్చక గోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు



# రాజంపేట పార్లమెంట్ గెలుపు బిజెపి దే

## నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి



రాజంపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయం అని, రాజంపేట పార్లమెంటులో బిజెపి విజయం సాధిస్తుందని మాజీ ముఖ్యమంత్రి, బిజెపి పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. బిజెపి పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని రాజంపేట బిజెపి ప్రతినిధి బృందం కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు .రాజంపేట పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీలో బిజెపికి మంచి మెజారిటీ వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పార్లమెంటులోని ఎన్డీఏ కూటమి బిజెపి టిడిపి జనసేన నాయకులందరూ కూడా కలిసికట్టుగా పనిచేయడం కారణంగానే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎప్పుడు కనివిని ఎరగని విధంగా ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని, కిరణ్ కుమార్ రెడ్డి ని మంచి మెజారిటీతో ప్రజలు గెలిపించబోతున్నారని, నాలుగో తేదీ ఇది స్పష్టంగా తెలుస్తుందని వారి సందర్భంగా తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలు చాలా స్పష్టంగా ఎన్నికల రోజు కనబడ్డాయని ప్రజల తీర్పు ఈవీఎం బాక్స్ లో నిక్షిప్తమై ఉన్నదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రైల్వే కోడూరు కన్వీనర్ గాదెల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు వై సురేష్ రాజు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బీజేపీ సీనియర్ నాయకులు వాకచర్ల సుబ్బారావు, యువమోర్చా నాయకులు ముంగి మోహన్, పార్లమెంటు నాయకులు తోట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేరు శనగ విత్తనాల నాణ్యతను పరిశీలించిన అధికారులు



చక్రాయపేట మేజర్‌న్యూస్: వేరుశెనగ విత్తన నాణ్యతను ఏడీఏ (రెగ్యులర్) పులివెందుల ఏవి నరసింహా రెడ్డి పరిశీలించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ సబ్సిడీ విత్తనాలు తీసుకున్న రైతులు తప్పక సాగు చేయాలని రైతులు సాగు చేసి, వారి వారి పంటను ఈ క్రాప్ ( పంట నమోదు) చేయించు కోవాలని సలహా ఇచ్చారు మహాదేవ పల్లి ఆర్ బి కె లో 90 ఓల్ట్స్ నారాయణి రకము వేరుశెనగ విత్తనము ను పులివెందుల సహాయ వ్యవసాయ సంచా కులు నరసింహారెడ్డి, విత్తనాల నాణ్యతను పరిశీలించిన వారిలో మండల వ్యసాయాధికారి నవంత్ బాబు రైతులు తదితరులు ఉన్నారు.

# నగర అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్

మొదటిపేజీ తరువాయి

ఇచ్చారు. దేవుని కడప రోడ్ నందు ప్లాజా వద్ద ప్లాంటేషన్ చేయించుటకు చర్యలు చేపట్టాలని హార్టికల్చర్ వారికి సూచనలను ఇచ్చారు.మాచుపల్లి ప్లాజా మొత్తం క్లీనింగ్ చేయించాలని అధికారులను ఆదేశించారు. దేవుని కడప సర్కిల్ సంబంధించిన అప్రోచ్ రోడ్స్ కంప్లీట్ చేసుకోవాలని ఆదేశించారు. అప్రోచ్ రోడ్స్ ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డ్ జంక్షన్ డ్రైన్ గ్యాప్స్ పనులను ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి విభాగ అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డ్ జంక్షన్ పనులను వెంటనే ప్రారంభించు విదంగా చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి విభాగ అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డ్ జంక్షన్ నుండి గౌస్ నగర్ స్కూలు వరకు ఏర్పాటు చేస్తున్నటువంటి డ్రైన్ గ్యాప్స్ పూర్తి చేయటకు పలు విధమైన సూచనలనుఇచ్చారుఅల్మామసాపేట నందు సర్కిల్ సంబంధించిన మెటీరియల్ మొత్తం ఆర్డర్ చేసుకోవాలని అన్నారు. కమిషనర్ అల్మాస్‌పేట సర్కిల్ పనులను పూర్తి చేసుకోవాలని ఆదేశించారు.

# పైన పటారం లోన లొటారం

మొదటిపేజీ తరువాయి

ఇస్తాము తీసుకువెళ్లడంటూ ఆ ప్రముఖ మాల్ వ్యక్తులు వినియోగదారుడికి సమాధానం ఇవ్వడం చూస్తుంటే ప్రజల ఆరోగ్యమన్న, ప్రాణమన్న వీరికి లెక్కలేదనిపిస్తుంది. అసలు ఆ పదార్థం వినియోగించే సమయం దాటి రెండు వారాలైనా అమ్మడమే నేరమైతే, వారు వినియోగదారునికి ఇస్తున్న సమాధానం చూస్తుంటే మరి ప్రజలు ఎటువంటి మాయలో, భ్రమలలో పైపై సొగసులు చూసి ఆఫర్లకు ఎగబడుతున్నారో అర్థమవుతుంది.

### అధికారుల పనితీరు ఎక్కడ?

వివిధ మాల్స్ లో, సూపర్ మార్కెట్లో నాణ్యత లోపించి, ఎక్స్పైర్ అయిన పదార్థాలు అమ్ముతున్న వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అధికారులు మాత్రం ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మే చందంగా భారీ బ్రాండ్ల పేర్లు చెబుతూ ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ముఖ్యంగా బడా మాల్స్ లో వాళ్లు ఆడిందే ఆట పాడిందే పాటల పరిస్థితి తయారయింది. ఒక్కసారి బడా మాల్స్ లో క్షుణ్ణంగా తనిఖీ చేస్తే అన్ని చట్ట విరుద్ధమైన వ్యవహారాలే కనిపిస్తాయని పలువురు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి బడా మాల్స్ పై తనిఖీలు చేపడితే ఇకపై నైనా నాణ్యమైన సేవలు ప్రజలు పొందగలరని పలువురు కోరుతున్నారు.

